క్లుప్తంగా

'ఉండబండ'లో ప్రత్యేక పూజలు



వీరభద్రస్వామికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

విడపనకల్లు: మండలంలోని ఉండబండ వీరభద్రస్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకముందు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

విడపనకల్లు: మండలంలోని కడదరబెంచి గ్రామానికి చెందిన అరుడప్ప గారి ప్రేమలతకు రూ.1.40 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు కురుబ ధనలక్ష్మి, మాజీ ఎంపీపీ రమణారెడ్డి, మాజీ సర్పంచు పంపాపతి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రమణయాదవ్, నాయకులు కురుబ దేవరాజు, సోమశేఖర్‌రెడ్డి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యం

విడపనకల్లు: మండలంలోని ఉండబండ వీరభద్రస్వామి దేవాలయంలో పాల్తూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ దాసరి లక్ష్మీదేవి, వెంకటేశులు కుమార్తె గాయిత్రి–బోయ రాజు వివాహానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు భరత్‌రెడ్డి, శ్రీరాములు, బసవరాజు, శివగౌడు, షణ్ముఖగౌడు,డిష్ వెంకటేశులు, సింగాడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కారం

కూడేరు: మండలంలోని కడదరకుంటలోని బీసీ, ఎస్సీ కాలనీల్లో విద్యుత్ లైన్ సరిగా లేక కొద్ది రోజులుగా కాలనీవాసులు విద్యుత్ సమస్యతో ఇబ్బందిపడేవారు. కాలనీవాసులు విషయాన్ని స్థానిక వైఎస్సార్‌సీపీ నేత తువ్వటి హరీష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన కాలనీవాసులతో కలిసి ట్రాన్స్ కో అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. ఆదివారం అధికారులు ఆయా కాలనీల్లో నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి లైన్ ఏర్పాటు చేశారు. కరెంట్ సమస్య తీరడంతో ఆయా కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.

బసాపురం ఆంజనేయుడికి విశేష పూజలు



కూడేరు: మండలంలోని బసాపురం ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టువస్త్రాలు, పుష్పాలతో అర్చకులు మూలవిరాట్‌ను అలంకరించి ఆకు పూజ కట్టారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

భానుడి భగభగలు



జనం లేక వెలవెలబోతున్న లక్ష్మీబజార్ సర్కిల్

రాయదుర్గంటౌన్: భానుడి భగభగలు ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలు దాటితే బయట వచ్చేందుకు జంకుతున్న పరిస్థితులు. ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రస్తుతం రాయదుర్గంలో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండ ప్రభావంతో విద్యార్థులు, ఉద్యోగులు, ఆటో, బస్సు, లారీ, ట్రాక్టర్ డ్రైవర్లు, మేస్త్రీ, కూలీలు, తోపుడు బండ్ల వ్యాపారులు అవస్థ పడుతున్నారు. ఎండల తీవ్రతకు జనం శీతల పానీయాలు, మజ్జిగ, పుచ్చకాయల వైపు మొగ్గు చూపుతున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు అనవసరంగా బయట తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని, లేనిపక్షంలో వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం



కళ్యాణదుర్గం: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్



రాయదుర్గం: ఏరియా ఆస్పత్రిలో చిన్నారికి పండ్లు, బ్రెడ్డు అందజేస్తున్న విప్ కాపు, వైఎస్సార్‌సీపీ నాయకులు



ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

- మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కళ్యాణదుర్గం: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై...జగన్...జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేస్తూ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం మంత్రి కేకు కట్ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. మంత్రి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో మరింత సంక్షేమం కోసం మనమందరం జగనన్నకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మి, రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, వాల్మీకి సేవా సమితి తాలూకా అధ్యక్షుడు గోవిందు, నాయకులు సుధీర్, నరేంద్రరెడ్డి, బ్రహ్మయ్య, సచివాలయాల కన్వీనర్లు అర్చన, ఆంజినేయులు, తిమ్మరాజు, గంగాధర్, మాజీ మండల కన్వీనర్లు తిరుమల వెంకటేశులు, సోమనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ స్ఫూర్తితోనే పార్టీ స్థాపన ..

రాయదుర్గం: వైఎస్సార్ స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మదిలో పార్టీ పుట్టుకువచ్చిందని, ఆ ప్రయత్నమే ఈ రోజు రాష్ట్ర భవిష్యత్తును కాపాడుతోందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం 12 ఏళ్లు పూర్తి చేసుకుని ఆదివారం 13వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా పట్టణంలోని వినాయక సర్కిల్ వద్ద విప్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. విప్ మాట్లాడుతూ టీడీపీ, కాంగ్రెస్ జతకట్టి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా అణచివేసేందుకు చేసిన కుట్రలు, కుతంత్రాలకు ఎదురొడ్డి నిలబడ్డాడన్నారు. తండ్రి ఆశయ సాధనతో పాటు తన కుటుంబాన్ని నమ్ముకున్న రాష్ట్ర ప్రజానీకం కోసం అలుపెరుగని పోరాటం చేశాడని గుర్తుచేశారు. ఒక్క ఎమ్మెల్యే, ఒక్క ఎంపీతో మొదలైన ప్రస్థానం నేడు దేశ రాజకీయాల్లోనే సరికొత్త విధానాలకు నాంది పలికారన్నారు. టీడీపీకి వచ్చే సార్వత్రిక ఎన్నికలే ఆఖరివని, శని బాబును ప్రజలు శాశ్వతంగా వదిలించుకుంటారన్నారు. అనంతరం స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ ముస్తాక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, గ్రీవెన్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు గౌని కాంతారెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, పార్టీ నాయకుడు పొరాళ్ల శివ, గుమ్మఘట్ట మండల కన్వీనర్ బోయ మంజునాథ, కౌన్సిలర్లు, పార్టీ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం..

ఉరవకొండ: ప్రజా సంక్షేమం కోసమే వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా పార్టీ సీనియర్ నేత ముల్లగిరిపల్లి ఓబన్న చేత పార్టీ జెండా ఆవిష్కరింపజేశారు. అనంతరం పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు చేత కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ, ప్రభుత్వ పదవుల్లో సామాజిక న్యాయాన్ని అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. విద్య, వైద్య రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సీఎం సాగిస్తున్న సుపరిపాలనతో ప్రతిపక్ష పార్టీలకు వణకుపుడుతోందన్నారు. 2024లో మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడానికి అందరూ సమష్టిగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ లలితమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప, పట్టణ కన్వీనర్ ఓబులేసు, పార్టీ బీసీ సెల్, పంచాయతీ రాజ్ జిల్లా విభాగం అధ్యక్షులు సీపీ వీరన్న, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవింద్, సచివాలయాల మండల కన్వీనర్ కాశీం, వక్ఫ్‌బోర్డు జిల్లా డైరెక్టర్ మీరం బాషా, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు ఏసీ ఎర్రిస్వామి, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన వైఎస్సార్‌సీపీ జెండా

డి హీరేహాళ్(రాయదుర్గం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం డి హీరేహాళ్ ఎంపీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ ఎం.పవిత్ర, పార్టీ మండల కన్వీనర్ ఎం. వన్నూర్‌స్వామి, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మార్కెట్‌యార్డ్ చైర్మెన్ భోజరాజ్‌నాయక్, సర్పంచ్ లక్ష్మి, కాదలూరు, ఓబుళాపురం, మలపనగుడి సర్పంచులు హనుమంతరెడ్డి, మల్లికార్జున, రుద్రేష్, పార్టీ నాయకులు సింగాడి జగదీష్, తొండె వెంకటేశులు, సురేష్ యాదవ్, ఖాసీం పీరా పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బొమ్మనహాళ్ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఉద్దేహాళ్‌లో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు పరమేశ్వర, యోగేశ్వరరెడ్డి, కోటేశ్వరరెడ్డి, తిప్పేస్వామి, నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, మహేష్, బసవరాజు, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని పూలకుంటలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ బోయ మంజునాథ, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, నాయకులు కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, ఆర్టీ కాంతారెడ్డి, సర్పంచులు ఉమేష్,అనిల్, రాజేష్, ఎంపీటీసీ ఈరన్న, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కోనాపురం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, సర్పంచు మోనాలిసా, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, యువజనవిభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాకెట్ల బాబు, మండల కార్యదర్శి నల్లబోతుల రాజు, కిసాన్ సెల్ కార్యదర్శి రఘుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, బీసీ సెల్ కార్యదర్శులు వీరభద్రగౌడ్, సెట్టికల్లు, బెస్త ఆది, సీనియర్ నాయకుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉత్తమ జీవితం



మాట్లాడుతున్న మౌలానా

రాయదుర్గంటౌన్: అల్లా విధేయులుగా ప్రవక్త చూపిన మార్గంలో నడిస్తేనే మనిషి జీవితానికి సార్థకత లభిస్తుందని, ప్రధానంగా విద్యతోనే ఉత్తమ జీవితం చేకూరుతుందని మౌలానాలు బదియుజ్జమ మదని, సయ్యద్ వాజిద్ హసన్ మదని, షాఫిక్ అలాంఖాన్ అన్నారు. పట్టణంలోని మహమ్మద్ అరబిక్ కళాశాల 97వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలిం మౌల్వీ కోర్సు పూర్తి చేసుకున్న 24 మంది విద్యార్థులకు, హఫీజే ఖురాన్ పూర్తి చేసుకున్న 11 మంది విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన మౌలానాలచే సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అనంతరం మౌలానాలు ఇస్లాం యొక్క జ్ఞానం, ప్రాముఖ్యతను వివరించారు. సర్వశక్తిమంతుడైన అల్లా మార్గంలో నడిచి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. సమాజం, తల్లిదండ్రుల పట్ల విధేయులుగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మదరసా మహమ్మదీయ అరబిక్ కళాశాల ప్రెసిడెంట్ నూరుల్లా ఖాన్ వరాని, కార్యదర్శి అమీర్ హమ్జా, ప్రిన్సిపాల్ అష్రఫ్ ఫైజీ పాల్గొన్నారు.


నేటి నుంచి 'హజ్రత్ సయ్యద్' ఉరుసు



కొండపై హజ్రత్ సయ్యద్ జాఫర్ షా వలి సమాధి

రాయదుర్గం టౌన్: పట్టణంలోని కొండపై వెలసిన హజ్రత్ సయ్యద్ జాఫర్ షా వలి 305వ ఉరుసును సోమ, మంగళవారం రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. సోమవారం గంధం (సందల్) ఉత్సవం నిర్వహించనున్నట్లు దర్గా నిర్వాహకులు మంజూర్‌ఖాద్రి, పీరా, రియాజ్, రఫీక్, సర్దాస్, నిజాముద్దీన్ తెలిపారు. మంగళవారం జియారత్ కార్యక్రమంతో ఉరుసు ముగుస్తుందన్నారు. కులమతాలకు అతీతంగా జరిగే జాఫర్ షావలి ఉరుసు భక్తులు విచ్చేసి మొక్కులు తీర్చుకోవాలని వారు కోరారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధిస్తాం



మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎంవీ రామచంద్రారెడ్డి అఖండ విజయం సాధిస్తారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భవ దినోత్సవంలో పాల్గొన్న విప్ అక్కడే విలేకరులతో మాట్లాడారు.. టీడీపీని మేధావులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఏమాత్రం విశ్వసించడం లేదన్నారు. దీన్ని పసిగట్టి పచ్చ బ్యాచ్ ప్రలోభాలకు తెరతీసిందని ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా ఓటర్ల మనసు మార్చడం ఎవరి తరం కాదనే విషయం గుర్తుచుకోవాలని హితవు పలికారు. ఓటమి భయం వెంటాడడంతోనే చంద్రబాబు మతిభ్రమించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని విప్ ధ్వజమెత్తారు. బాబుకు చేతకాకనే పీడీఎఫ్ అభ్యర్థులతో జత కట్టారని, ఒంటరిగా పోటీ చేసే సత్తా ఆయనలో లేదన్నారు. అలాగే మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఉనికి చాటుకునేందుకోసం నిత్యం పనిగట్టుకుని ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై అసత్య ఆరోపణలు వల్లివేస్తున్నారని విప్ ధ్వజమెత్తారు. నీచ రాజకీయాలకు కాలవ పరాకాష్టగా నిలిచారన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక్క ఓటు కూడా ఇన్‌వాలిడ్ కాకుండా సమర్థులకే ఓటు వేసి వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం



ఉరవకొండ: పోలింగ్ సామగ్రిని తరలిస్తున్న ఎన్నికల అధికారులు



వజ్రకరూరు: ఏర్పాట్లు పరిశీలిస్తున్న గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర

ఉరవకొండ: ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. స్థానిక ఎస్‌కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తహసీల్దారు షాషుద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ గురుప్రసాదు, ఎన్నికల తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి తదితరులు ఎన్నికల అధికారులకు ఆదివారం పోలింగ్ సామగ్రి పంపిణీ చేశారు. సోమవారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల సామగ్రిని అధికారులు పోలింగ్ బూత్‌లకు తరలించారు.

బొమ్మనహాళ్: పోలింగ్‌కు ఏర్పాట్లను సిద్ధం చేశామని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ శివ, ఎంపీడీఓ షకీలాబేగంతో కలసి ఆయన ఆదివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బొమ్మనహాళ్ మండలంలో 797 పట్టభద్రులు, 31 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. వీరి కోసం రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సోమవారం పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రెండు పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సోమవారం పోలింగ్ సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ అనిల్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్లు కేశవరెడ్డి, చంద్రశేఖర్, ఎన్నికల అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బెళుగుప్ప: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 751 పట్టభద్రుల ఓటర్లు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు 31 మంది ఉన్నట్లు తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి తెలిపారు. పీఆర్‌డీఈ అరుణ్‌కుమార్, జేఈ సుధాకర్, వీఆర్వో ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు మండల కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ ఫణికుమార్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గంగావతి తెలిపారు. మండలంలో 744 మంది గ్రాడ్యుయేటర్లు, 22 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును ఉపయోగించనున్నట్లు వారు తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద భద్రతతోటు, మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.



బొమ్మనహాళ్: పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు



బెళుగుప్ప: ఏర్పాట్లు పరిశీలిస్తున్న తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి

పోలింగ్‌లో పొరపాట్లకు తావివ్వొద్దు



కళ్యాణదుర్గం: పోలీసు సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ బి.శ్రీనివాసులు



రాయదుర్గం: పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు

రాయదుర్గం/కళ్యాణదుర్గం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కళ్యాణదుర్గం డీఎస్పీ బీ శ్రీనివాసులు హెచ్చరించారు. ఆదివారం సీఐ యుగంధర్‌తో కలసి ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పోలీస్ సిబ్బందికి రాయదుర్గంలో అవగాహన కల్పించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలోనూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌లోకి వెళ్లే ఓటర్ల వద్ద పెన్నులు, సెల్‌ఫోన్లు, కెమెరాలు బయటే గుర్తించి నియంత్రించాలన్నారు. ఆయా మండలాల ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో చేయాలన్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని 37 పోలింగ్ బూత్‌ల పరిధిలో పట్టభద్రులు 17,840, ఉపాధ్యాయులు 1012 మంది ఉన్నట్లు ఎన్నికల పరిశీలకులు తెలిపారు.

బందోబస్తు పక్కాగా నిర్వహించండి..

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పోలీసులు బందోబస్తు పక్కాగా నిర్వహించాలని డీఎస్పీ బి.శ్రీనివాసులు సూచించారు. కళ్యాణదుర్గంలోని సర్కిల్ కార్యాలయ ఆవరణలో సీఐలు తేజమూర్తి, శ్రీనివాసులుతో కలిసి ఆదివారం డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బందికి పలు సూచనలిచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అలజడులు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఉదయం 8 నుంచి పోలింగ్ ప్రారంభం..

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు వరకు ఓటింగ్ కు అనుమతిస్తామని కళ్యాణదుర్గం ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు అలాట్ చేసిన సిబ్బందికి సంబంధిత సామగ్రి ఇచ్చి పంపామన్నారు. పోలింగ్ నిర్వహణ అధికారులకు మాసుకలకు తప్పని సరిచేశామని వివరించారు. ప్రశాంత వాతారణం లో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. కాగా రాయదుర్గం పట్టణంలోని రాధాకృష్ణ మున్సిపల్ హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ యుగంధర్, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, తహసీల్దార్ మారుతి వివిధ శాఖల అధికారులతో కలసి పర్యటించారు. సౌకర్యాలు, ఇబ్బందుల పై ఆరా తీశారు. అనంతరం కేంద్రానికి 100 మీటర్ల దూరంలో గీతలు వేసి లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

సురక్షిత ప్రయాణానికి 'మార్గం' సుగమం



నూతనంగా నిర్మించిన తారు రోడ్డు

రాయదుర్గం రూరల్: మండలంలోని రాయదుర్గం – భూపసముద్రం రోడ్డు నుంచి రాయంపల్లి మీదుగా గుమ్మఘట్ట మండలం బేలోడు గ్రామం వరకు 5.2 కి.మీ రోడ్డు పూర్తి అధ్వాన్న స్థితికి చేరుకుంది. అలాగే గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు రాయంపల్లి సమీపంలో పీఆర్ రోడ్డు కోతకు గురి కావడంతో.. ఆ రెండు గ్రామాల నుంచి రాయదుర్గం పట్టణానికి రాకపోకలు స్తంభించాయి. ఈ విషయాన్ని బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, రాయంపల్లి సర్పంచ్ గొల్ల చంద్రకళ తదితరులు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కోతకు గురైన రోడ్డును యుద్ధప్రాతిపాదికన నిర్మించడానికి, అలాగే బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని పంచాయితీ రాజ్‌శాఖ అధికారులకు విప్ ఆదేశాలు జారీ చేశారు. ఈక్రమంలోనే వరద నీరు ఆగిన వెంటనే కోతకు గురైన రోడ్డు మరమ్మతులు చేపట్టి కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ రెడ్డి రాకపోకలను పునరుద్ధరించారు. అలాగే కొత్త రోడ్డు నిర్మాణానికి 2023 జనవరి 22న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలసి విప్ పనులు ప్రారంభించారు. ఏఎంసీ నిధులు రూ.1.38 కోట్లతో రెండు రీచ్‌లుగా ప్రారంభించిన రోడ్డు నిర్మాణ పనులు మొదటి విడతలో 3.5 కి.మీ. రోడ్డు పూర్తి అయింది. మిగిలిన 1.7 కి.మీ రోడ్డు నిర్మాణ పనులను కూడా త్వరితగతిన ప్రారంభిస్తామని కాంట్రాక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా విప్‌తో పాటు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

'కార్పొరేట్‌కు కొమ్ముకాస్తున్న బీజేపీ'

కూడేరు: బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ దేశ ప్రజలకు అన్యాయం చేస్తోందని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగం గౌతం ధ్వజమెత్తారు. ఆదివారం కూడేరులో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవికృష్ణ రామనాయుడు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన విధివిధానాలను ఆయన వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ వచ్చే ఎన్నికల్లో కనుమరుగై పోతుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్ల ప్రతాప్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్, ఓబీసీ జిల్లా చైర్మన్ రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.